# బడిడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి

**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి డీఈఓ రాధా కిషన్**





పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : బడి ఈడు పిల్లలందరిని ప్రైవేట్ పాఠశాలలో కాకుండా తప్పనిసరిగా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.. గురువారం మండల పరిధిలోని వీరోజిపల్లి తాండ... పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు యూనిఫామ్ లను అందజేశారు.. అనంతరం పెద్ద శంకరంపేట లోని పాఠశాలలో విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి జిల్లా విద్యాధికారి రాధా కిషన్ లు మధ్యాహ్న భోజనం చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించే విధంగా సర్వే చేయడం జరిగిందన్నారు... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని మౌలిక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని ఆయన వివరించారు.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన టీచింగ్ స్టాఫ్ తో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మంచిర్యాంకులు సాధించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. గురువారం బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం అల్పాహారం . రాగిజావను అందించడం జరుగుతుందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్య రంగానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు.. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 6000 పాఠశాలలు మూతపడ్డాయని పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందన్నారు.. నారాయణఖేడ్ ప్రాంతం నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థ ర్యాంకులు సాధించారని ఆయన వివరించారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.. ఉపాధ్యాయ కృషి వల్ల విద్యార్థులు జీవితంలో మంచి స్థాయికి ఎదుగుతారు అన్నారు... ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించడం జరిగిందన్నారు.. అంగన్వాడి కేంద్రాల్లో సైతం అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్.. తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిశా.. ఎంఈఓ బుచ్చా నాయక్.. ఎంపీపీ జంగం శ్రీనివాస్ నోడల్ అధికారి వెంకటేశం . రాజేశ్వరరావు. విట్టల్.. ఎంపీటీసీలు మీనా సుభాష్ గౌడ్ రాజు..మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు. సురేందర్ రెడ్డి నారా గౌడ్.. అలుగుల సత్యనారాయణ.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్ . దాచా సంగమేశ్వర్.. కుంట్ల రాములు పెరుమల్ గౌడ్ అంజిరెడ్డి ఆయా గ్రామాల నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కనెక్షన్ల కోసం ఇంటింటి సర్వేను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్





పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : స్థానిక శంకరంపేట్ (అ) మండల కేంద్రంలో మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ల పై ఇంటింటి సర్వేను పరిశీలించారు.సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కనెక్షన్లు ఏర్పాటు చేసిన తర్వాత కుటుంబ సభ్యులు పెరగడంతో, తాగునీటి అవసరాలు అనుగుణంగా ఏర్పాటు కోసం పది రోజులపాటు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మంచినీటి కనెక్షన్లు కుటుంబ సభ్యుల వివరాలు, నీటి అవసరాలు ఆర్డబ్ల్యూఎస్ శాఖ అభివృద్ధి చేసిన ప్రత్యేక యాప్ లో నమోదును స్వయంగా పరిశీలించి నమోదు చేశారు. పెరిగిన కుటుంబాలకు అనుగుణంగా కావలసిన నీటి అవసరాలు గుర్తించాలన్నారు.

ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో తయారుచేసిన ప్రత్యేక యాప్ సర్వే వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించిన ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్

- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణం రాజీవ్ రహదారి పరిసర ప్రాంతాలలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి చనిపోవడం జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ కుంకుమ మిల్లు చౌరస్తా, రంగీలా దాబా చౌరస్తా, రాజీవ్ రహదారి సిఏఆర్ హెడ్ క్వార్టర్ చౌరస్తా, సిరిసిల్ల రోడ్డు రేణుక ఎల్లమ్మ టెంపుల్ చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా ప్రదేశాలను సిపి ఆదేశానుసారం గురువారం రోజున ట్రాఫిక్ ఏ సిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ,ఎస్ ఐ వినయ్ సాగర్ తో కలిసి సందర్శించారు. ప్రమాదాల నివారణ గురించి తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి పర్యవేక్షణ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణ గురించి త్వరలో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సైన్ బోర్డులు రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక సిగ్నల్స్ రంబుల్ స్ట్రిప్స్, ఇల్యూమినేషన్ టవర్లు, ఏర్పాటు చేయడం గురించి పోలీస్ కమిషనర్ మేడం ద్వారా ఆర్ అండ్ బి మరియు హెచ్ కే ఆర్ డిపార్ట్మెంట్కు నివేదికలు పంపిస్తామని తెలిపారు. త్వరలో పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు.

## విద్యుత్ శాఖ అధికారులు పనితీరు మార్చుకోవాలి

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ అధికారులు త మ పనితీరును మార్చుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు... గురువారం పెద్ద శంకరంపేట లో నిర్వహించిన విద్యుత్ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.. గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఆ శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు... వారం రోజుల లోపు అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలో ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని.. అన్నారు.. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డి ఈ కృష్ణారావు.. ఏడి మోహన్ బాబు ఏవో శ్రీకాంత్.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు నారా గౌడ్ సురేందర్ రెడ్డి ఆర్యన్ సంతోష్ కుమార్ సుభాష్ గౌడ్ సంగమేశ్వర్ పెరుమల్ గౌడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఊబ చెరువు మాయం

## అక్రమ లేఔట్ అడ్డగోలు డిటిసిపి వెంచర్. అధికారులకు పలుమార్లు కంప్లైంట్ చేసిన పట్టించుకోని వైనం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : చెరువులను కాపాడాల్సిన అధికారులు లంచావతారంలో మునిగిపోతున్నారు సదాశివపేటలో ఉబ చెరువు కింద సర్వే నంబర్ 399లో కట్ట మైసమ్మ గుడిని పూడిచివేస్తూ మినీ ట్యాంక్ బండ్ ను సైతం కూల్చి రోడ్డు వేసిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం చూస్తుంటే అధికారులు పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. ప్రభుత్వ అధికారులు మామూళ్లకు రాజకీయ వ్యక్తులకు తలొంగి గత ప్రభుత్వం కోట్ల రూపాయలతో ఆహ్లాదకరమైన ప్రజల కోసం ఏర్పాటుచేసిన మినీ ట్యాంక్ బండ్ ను సైతం కూల్చివేసిన వెంచర్ వేసిన అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సంబంధిత అధికారులు మామూళ్లకు లొంగీ అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు శూన్యం. రాజకీయ నాయకుల అధికారుల సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. రియాల్టర్లు రైతుల వద్ద వ్యవసాయ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి నాలా కన్వర్షన్ చేయకుండానే ప్రభుత్వానికి నాలా ఫీజు ఎగవేస్తూ ప్లాట్లు కొనుగోలుదారులకు గుంటల లెక్కన రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. రియాల్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్లలో రోడ్లు, పైప్ లైన్ లు వేసి ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారు. అక్రమ వెంచర్ల ఏర్పాటుతో ప్రభుత్వ ఆదాయనికి భారీ మొత్తంలో గండి పడుతుండగా, రియాల్టర్లు, అధికారులు మాత్రం లక్షలు గడిస్తున్నారు. సదాశివపేట చుట్టూ తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన వెంచర్లలో రియల్ వ్యాపారులు ఇష్టారీతిన వెంచర్లు ఏర్పాటు చేసి కస్టమర్లకు ప్లాట్లను అంట గడుతున్నారు .వెంచర్లలో ఎలాంటి పనులు చేపట్టకుండానే కాగితాలపైనే ప్లాట్లు విక్రయించి లాభాలు ఆర్జించి చేతులు దులుపుకున్నారు.

**శిఖం భూమి మాయం...?**

మండలంలోని ప్రభుత్వ భూములను చెరువు శిఖాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వెంచర్ పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్ పై ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవటం లేదు ఊబ చెరువు అంటే 100 ఎకరాల పైనే ఉంది చెరువు ముందర భాగం ఫెన్సింగ్ చేసి కబ్జా చేశారు ఏకంగా మధ్యలో నుండి కట్టను తవ్వి రోడ్డు వేశారు. కట్ట మైసమ్మ గుడిని తొలగించారు చెరువుని నమ్ముకొని బతుకుతున్న బెస్తవారి జీవితాలు ఆగమైపోతున్నాయని వాపోతున్నారు. వెంచర్ లో శిఖం భూమి ఉందని, కుంట శిఖం ఆక్రమించి వెంచర్ ఏర్పాటు చేసినట్లు పాత రికార్డులు చెబుతున్నాయి. గతంలో ఇక్కడ పని చేసిన ఓ రెవెన్యూ ఉద్యోగి లక్షల రూపాయలు తీసుకుని రెవెన్యూ రికార్డులలో ఉన్న శిఖం భూమిని మాయం చేసి పట్టాదారుల పేరున అక్రమంగా మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొఖాపై కూడా శిఖం భూమిని కబ్జా చేసి రూపు రేఖలు మార్చేశారు.

**ఇవీ నిబంధనలు...**

లేఔట్ వెంచర్ వేయాలంటే డిటిసిపి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ నుంచి కూడా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. వెంచర్లోని పది శాతం స్థలం సంబంధిత గ్రామ పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేయాలి. కరెంట్ పోల్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఆట స్థలం,గుడికి స్థలం వదిలి మిగతా భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించాలి. కానీ ఈ నిబంధనలను రియల్ వ్యాపారులు పాటించడం లేదు. నిబంధనలు పట్టించుకోవటం లేదని విమర్శలు ఉన్నాయి. ఈ తంతుపై జిల్లా మంత్రి స్పందించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

# శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రాబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయాలిటి టు ఎనిమల్స్ ఆధ్వర్యంలో , అదనపు ఎస్పీ మహేందర్ జిల్లా పశు వైద్యాధికారి విజయ శేఖర్ రెడ్డితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖ వారు ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాలు



నిర్వహించి జంతువుల చట్టాల గురించి అవగాహన కల్పించాలని, బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని తెలియజేయాలన్నారు.జంతువుల నిబంధనలను ఉల్లంఘించినచో వెయ్యి రూపాయలు జరిమానా గాని, మూడు నెలలు జైలు శిక్ష గాని విధిస్తారని తెలియజేశారు. జిల్లాలో తూప్రాన్ టోల్గేట్, నర్సాపూర్ చౌరస్తా, కోలపల్లి చెక్పోస్టుల వద్ద పోలీసు, వెటర్నరీ, రవాణా శాఖ అధికారులతో సమీకృత చెక్పోస్టులు ఏర్పాటు చేస్తారని పశువుల అక్రమ రవాణాను నిరోధించి పట్టుబడిన పశువులను దగ్గర్లోని గోశాలలకు తరలించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించి ముందుగానే బైండోవర్ చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. జిల్లాలో కుక్కల బెడద, కోతుల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మెదక్ లో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను అతి త్వరలో ప్రారంభించాలని మెదక్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో పోలీసు ,వెటర్నరీ, రవాణా శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : సీఐటీయూ




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ రాష్ట్రంలో ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు గారికి మరియు డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి శ్రీ రామ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గ్రా మీణ ,పట్టణ ప్రాంతాల్లో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు అనేక రకాల ప్రభుత్వం ఇచ్చిన ట్రైనింగులు పొందారు. రిజిస్టర్లు రాయడం, ఆన్లైన్ పనిచేయడం, ప్రజలకు మందులు అందజేయడం, గర్భిణీ లు, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలందరికీ ఆరోగ్య సేవలు క్షేత్రస్థాయిలో అందిస్తున్నారు. కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారు. వీరికి ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డు కూడా ప్రకటించిందనీ గుర్తు చేశారు .ఇన్ని పనులు చేస్తూ ఇంత సీనియార్టీ ఉన్న ఆశాలకు కొత్తగా ఎగ్జామ్స్ పెట్టి వారి శక్తి సామర్థ్యాలను నిరూపించుకోమని చెప్పడం సమంజసం కాదని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కూడా ఇదే ఎగ్జామ్స్ నిర్వహించాలని అనుకుంటే ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆశాలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేసిన ఫలితంగా అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గారు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రద్దు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనం లాంటి హామీలు అమలుకు పూనుకోవాలి తప్ప ఆశాలకు కొత్త సమస్యలు తెచ్చి పెట్టడం న్యాయం కాదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అన్నారు. ప్రతి నెల గతంలో మాదిరి రెండవ తేదీనే వేతనాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న సర్వేల డబ్బులు వెంటనే చెల్లించాలని అన్నారు. పి ఎఫ్, ఈ ఎస్ ఐ, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 2 వ తేదీన గతంలో లాగా వేతనాలు ఇజ, ఈ ఎస్ఐ,ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తామని చెప్పిన హామీలకు సర్క్యులర్ లు ఇవ్వాలని డైమండ్ చేశారు.ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డైమండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకులు రేణుక,మాధవి,గోపమ్మ,వసంత,స్వప్న,అనసూయ,ఫాతిమా,లక్ష్మి,మా, దవి,చంద్రకళ,ఉమాదేవి,సంగీత,సునీత,గీత,మంజుల,సరిత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్నాలో పాల్గొన్న జిన్నారం ఆశా వర్కర్లు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలానికి చెందిన ఆశా కార్యకర్తలు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు నిరసన వ్యక్తం చేస్తూ, ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. కనీస వేతనం 18వేలు అమలు చేయాలని, ఆశాలకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిన్నారం ఆశా వర్కర్లు నాగమణి, నజీమా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి అనిత గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు అంటూ వ్యాధులు ప్రబలకుండా ఇంటి ఆవరణ చుట్టు మురుగునీరు నిలవకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి ఆవరణ చుట్టు పిచ్చి మొక్కలు మురుగునీరు నిలవడం వలన దోమలు నిలిచి మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధులు సంక్రమిస్తాయని వీటి వలన గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

